


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 7 జూన్ 2025 15 పేజీలు







# మొదలైన..



# బడిబాట కార్యక్రమం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా ప్రతి ఏటా విద్యాశాఖ నిర్వహించే బడిబాట కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభమయ్యింది. ఇందులో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ 6 నుంచి 19 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులను బడిలో చేర్పించేలా విద్యాశాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ మేరకు ఉపాధ్యాయులు బాలకార్మికులను, బడి బయట పిల్లలను, అనాథలను, అంగన్‌వాడీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.ప్రభుత్వం అందించిన విధి విధానాలకు అనుగుణంగా బడిబాట కార్యక్రమం నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 2లో

- జూన్ 6 నుంచి 19 వరకు వివిధ కార్యక్రమాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికకై చర్యలు
- పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన
- ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ

# 8వ తేదీన కోడెల పంపిణీ

- అనారోగ్యం, గాయాలపాలైన జీవాలకు మెరుగైన చికిత్స అందించాలి
- కోడెల కొరకు ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు
- https://rajannasircilla.telangana.gov.in/
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వేములవాడ తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ

సూర్య వేములవాడ 2లో



మాత శిశు ఆరోగ్య కేంద్రంలో

# శిశువు మృతి

- సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా..??
- తీవ్ర ఆరోపణలు చేస్తున్న తల్లిదండ్రులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్‌లోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో శిశువు మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ పాప మృతి చెందిందని కుటుంబీకులు తీవ్ర ఆరోపణలు (మిగతా 2లో)

భూ సమస్యల పై వచ్చిన

# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

- ఫామ్ ఆయిల్ పంట ద్వారా అధిక లాభాలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సూర్య కాల్వ శ్రీరాంపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తామని (మిగతా 2లో)

# మొదలైన... బడిబాట కార్యక్రమం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా.. ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా ప్రచారం చేపట్టాలని,తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం జరగాలని ప్రభుత్వం విద్యాశాఖ అధికారులకు,కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో అధికారులు ఈసారి పోస్టర్లు కూడా ముద్రించి సర్కారు బడుల్లో చదివితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పొందే ప్రయోజనాలను వివరిస్తున్నారు.కరపత్రాలు, బ్యానర్లు, సర్కారు స్కూల్స్‌లో చదవడం ద్వారా ఉపయోగాలు, అనుభవం కలిగిన టీచర్లు, ఫ్రీ యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, ఇలా అన్ని ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ టీచర్లు ప్రచారం చేయనున్నారు. వీటి గురించి ఉపాధ్యాయులకు మే నెలలో ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడం జరిగింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఎక్కడైతే సమస్యలు ఉంటాయో అక్కడ పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కొన్ని పాఠశాలలో వంటగది, ప్రహరీల సమస్య ఉందని, దశల వారీగా పరిష్కరానికి విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టుతున్నారు. జూన్ 12 నుంచి బడులు ప్రారంభమైన తొలిరోజునే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేలా ప్రణాళికలు చేస్తున్నారు. ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు, వర్క్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించనున్నారు.

# 8వ తేదీన కోడెల పంపిణీ

**సూర్య వేములవాడ**



ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన , నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.

**- క్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలు**

గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లో ఉన్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# మాత శిశు కేంద్రంలో శిశువు మృతి

(మొదటి పేజి తరువాయి)

చేస్తున్నారు. సరైన సమయంలో వైద్యం అందించకపోవడం... అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది, డాక్టర్లు లేకపోవడం...ఉన్న సిబ్బంది కూడా నిర్లక్ష్య వైఖరికే ఈ సంఘటన చేస్తుందని వారు ఆరోపిస్తున్నారు.మృతి చెందిన శిశువు తండ్రి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంకు చెందిన లింగాల వనిత గర్భవతిగా 9 నెలలు పూర్తి అయినందున, రెగ్యూలర్ చెక్ అప్ గురించి తేదీ: 02.06. 2025 న మాత శిశు కేంద్రనికి తీసుకుని రాగా డాక్టర్ చూసి హర్ట్ బీట్ కొంచెం తక్కువగా ఉన్నదని మందులు వ్రాసి ఇచ్చి పురిటి నొప్పులు రాగానే ఆసుపత్రికి తీసుకు రమ్మని అన్నారని తెలిపారు.తిరిగి 04.06.2025 రోజున ఉదయం మహిళకు పురిటి నొప్పులు రాగా వెంటనే మాత శిశు కేంద్రంలో చూపించగా ఇది చిన్ననొప్పి దీంతో ఏమి కాదు. పెద్దగా నొప్పులు రాగా మళ్ళీ ఆసుపత్రికి రమ్మని చెప్పి ఇంజక్షన్ వేసినారనీ తెలిపారు.తేది: 05.06:2025 రోజున సాయంత్రం 6:30 గంటలకు మహిళకు పురిటి నొప్పులు రాగా 108 అంబులెన్సులో తీసుకొని రాగా అబ్జర్వేషన్ లో ఉంచాలని తెలిపారు. గర్భవతిని రక్త పరీక్షల నిమిత్తం గ్రౌండ్ ఫ్లోర్ నుండి మొదటి ఫ్లోర్ కు నడిపించుకుని తీసుకెళ్లారని... తిరిగి హర్ట్ బీట్ చెక్ అప్ కోసం మొదటి ఫ్లోర్ నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు నడుచుకుంటూ తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు. హాట్ బిట్ సరిగా తెలియడం లేదని... రేడియాలజీ డాక్టర్ లేరని వచ్చేవరకు వేచి ఉండాలని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారని తెలిపారు. అస్వస్థత గురైన గర్భవతిని అర్ధరాత్రి సమయంలో ఆపరేషన్ థియేటర్లో తీసుకెళ్లి ఆపరేషన్ చేశారని తెలిపారు. తర్వాత కొద్ది నిమిషాలకు శిశువును కుటుంబీకులకు చూపించకుండా ఐసీయూకు తరలించి...కొంత సమయం తర్వాత శిశువు ఆపరేషన్ లోనే గుండె ఆగిపోయి మరణించిందని తండ్రికి తెలిపారని వెల్లడించారు. తన భార్య చికిత్స విషయంలో మాత శిశు కేంద్రం సిబ్బంది సరైన విధంగా స్పందించలేదని వారి నిర్లక్ష్యంతోనే పాప మరణించిందని శిశువు తండ్రి తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సరైన పద్ధతిలో అర్ధరాత్రి వేళ వైద్య సేవలు అందిస్తే తమ పాప మృతి చెందకుండా ఉండేదని వారు కన్నీరు మున్నీరువరవుతున్నారు. తన భార్యకు పురిటి నొప్పులు ఉన్నప్పుడు తీవ్ర కాలయాపన చేసి పాప మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని భర్త మహేష్ డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే కరీంనగర్ మాత శిశు సంక్షేమ కేంద్రానికి కరీంనగర్ నుండి కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలు, జిల్లాల నుండి కూడా డెలివరీల కోసం వస్తూ ఉంటారు. అలా ఆసుపత్రిలో నమ్మకంతో వచ్చిన వారికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత్ కృషి శంకల్ప అభియాన్ లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నరేందర్, కృష్ణవేణి, విజయ్, ప్రశాంతి, ఇఫ్కో కంపెని ప్రతినిధి బాలాజీ, ఎంఏఓ గణేష్, ఏఈఓ లు పాల్గొన్నారు.



# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి.

(మొదటి పేజి తరువాయి)

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. అంతరం గ్రామంలో పత్తి శ్రీనివాసరెడ్డి సాగు చేస్తున్న పామ్ ఆయిల్ పంటను పరిశీలించారు. అదేవిధంగా రైతులు ఫామ్ ఆయిల్ పంట ద్వారా అధిక లాభం పొందవచ్చని ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఫామ్ ఆయిల్ పంట సాగు చేయడంతో పాటు అంతర్ పంటలు వేసుకొని మంచి లాభాలు పొందవచ్చునని ఈ పంట ద్వారా రైతులకు తాలు కటింగు వంటి సమస్యలు లేవని ప్రభుత్వం ప్రోత్సాహకంగా సబ్సిడీ అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు సుముఖం మల్లారెడ్డి, అరెల్లి సుజాత రమేష్, చలిగంటి రామచంద్రం, సంబంధిత అధికారులు, నాయకులు, ఆయా మండలాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**



కాశి పాక భరత్ ఇరుకుల్ల గ్రామానికి చెందిన యువకుడు జనవరి 26వ తేదీన పోగొటు ట్కోగా అట్టి మొబైల్ని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి తన సిబ్బంది విశ్వతేజ కానిసే ట్బుల్ ద్వారా కనుగొని అట్టి ఫోను మంచిర్యాలలో ఉన్నట్లుగా సాంకేతిక పరిజ్ఞానంతో కనుగొని అట్టి సెల్ ఫోను భరత్ అను వ్యక్తికి పోలీస్ స్టేషన్లో అప్పగించనైనది. ఇట్టి ఫోనునువెతుకుటకు కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను అభినందించనైనది.

## రంగారావు సేవలు మరువలేనివి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొట్టిము క్కుల రంగారావు ఇటీవల మృతి చెందగా వారి కుటు ంబ సభ్యులు శుక్రవారం రంగారావు విగ్రహా ప్రతిష్టాపన చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ రంగారావు చేసిన సేవలు మరువ లేనివి, గ్రామంలో విద్యుత్ సమస్య ఉండగా ఒక ఎకరం భూమి సబ్ స్టేషన్ కి ఇచ్చి బేతిగల్ రామాలయం గుడి కోసం తన సొంత భూమిని విరాళంగా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల రాజేశ్వ రావు, చొప్పరి సారయ్య, గుజ్జుల రాం రెడ్డి, పడిదెల పాపారావు, బలగోని తిరుపతి, కంబాల సంపత్, గొట్టే పుల్లయ్య, ఐలయ్య, శ్రీనివాస్, వెంకట్ స్వామి, గ్రామస్తులు ఉన్నారు.

## 11న మాధవ పురుషుల పొదుపు సంఘ ఎన్నికలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘం ఎన్నికలు ఈనెల 11 వ తేది బుధవారం వారం రోజు నిర్వహిస్తారని సంఘ పర్యవేక్షకులు తొర్రి రవి తెలిపారు. 10వ తేదిన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఎన్నికల్లో పోటీ చేసేవారు నామినేషన్లు దాఖలు చేయాలని, 11న ఉపసంహరణ, తుది జాబితా విడుదల చేస్తారని, అదే రోజు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఈ నెల 15వ తేది ఆదివారం 11వ వార్షిక మహాసభ పట్టణంలోని గౌడ సంఘ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంఘ సభ్యులు మహాసభకు హాజరుకావాలని ఆయన తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 7 జూన్ 2025



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - రుద్రంగిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన**

**సూర్య, రుద్రంగి**

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు. భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.



పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు పెంచడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో 42కోట్ల తో ఏటీసీ సెంటర్, నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందన్నారు. మన ప్రాంతంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకుంటూ రుద్రంగి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్, నాయకులు కొమురె శంకర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, గండి నారాయణ, సూర యాదయ్య, దాసరి గంగారాజం, మాడిశెట్టి అభిలాష్, కేశిరెడ్డి నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, లింగం, గంగాధర్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలు చేయించాలి

**- నిర్మాణాలకు ఇసుక ఉచితం - ఎస్ హెచ్ జీ సభ్యులకు రుణాలు ఇప్పిస్తాం**
**- నిర్మాణాలపై ప్రతి వారం సమీక్ష - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారితో త్వరితగతిన పనులు మొదలు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లాలోని ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1413 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, మిగతావి కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు గ్రౌండింగ్ పై ఆరా తీశారు. ఇండ్ల మార్క్ ఔట్ లో ఉత్తమ పనితీరు చూపుతున్న పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నదని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం



అందుతుందని, బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయిల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయిలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయిలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫోటో తీసి అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి దాదాపు పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక తరలించి ఏర్పాటు చేయాలని సూచించారు.

**- గ్రామాల వారిగా గ్రూపులు పెట్టాలి**

జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా లబ్ధిదారులతో వాట్సాప్ గ్రూపులు పెట్టాలని సూచించారు. ఆ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తెలియజేయాలని పేర్కొన్నారు.

**- సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలి**

జిల్లాలోని అన్ని సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలని డీఆర్డీఓ శేషాద్రి సూచించారు. వర్మీ కంపోస్ట్ తయారీ పై వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు వినియోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని. జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఐదు గ్రామపంచాయతీల్లో కంపోస్టు షెడ్లు నిర్మించే ఏర్పాట్లు త్వరలో చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, డీఎల్పీఓ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**

రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పోలీ సులతో లాఠీ ఛార్జ్ చేయడాన్ని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ పరిశ్రమను యాజమాన్యం పనులు నిలిపి వేయకపోవడంతో గ్రామస్థుల నిరసనలు చేపడితే రైతులపై పోలీసులు లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వలన 12 గ్రామాల ప్రజల ఆరోగ్యానికి, వ్యవసాయానికి హానికరమని ప్రభుత్వం వెంటనే పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ తరఫున పోరాడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వద్లూరి సాయి కుమార్, ఎస్ కె, అప్రోచ్, కాసర్ల వినయ్, అజ్జు, గాజుల రాకేష్, సంతోష్, భాను కిరణ్, శ్రీనివాసరావు, సలీం, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లంతకుంట నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్

**- బాధ్యతలు స్వీకరణ**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, రుద్రంగి నుండి ఇల్లంతకుంటకు బదిలీపై రాగా ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుళ్ళు కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కార్యశాల కార్యక్రమం

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవేందర్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 జూన్‌లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికి గడపగడపకు చేరవేయాలని సూచించారు. అదేవిధంగా సేవా సుపరిపాలన పేదల సంక్షేమం మరియు వికసిత్ భారత్ కార్యకలాపాలను అన్ని గ్రామాలలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ అనూష్, యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మాజీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాష్, భూత్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ దిశా కమిటీ మెంబర్ బట్టుపీరియా, బండారి మహేష్, భుక్య జగన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మండలాన్ని అన్ని రంగాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, జంగం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి ఇంచార్జ్ ఎస్ఐగా మోతిరాం

**- బాధ్యతలు స్వీకరణ**

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండల ఇంచార్జ్ ఎస్ఐగా మోతిరాం శుక్రవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఇల్లంతకుంట మండలానికి బదిలీ కాగా వేములవాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన మోతిరాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోతిరాం మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# అక్రమంగా నీటిని తరలిస్తే చర్యలు తప్పవు

## - ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

అక్రమంగా నీటిని తరలించి రైతులకు కష్టాలు కలిగిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నామాపూర్ గ్రామ జంగం కుంట చెరువులోని నీటిని కాళేశ్వరం లింక్ టు మెగా కంపెనీ నీటిని పైపుల ద్వారా తరలిస్తుందన్న రైతుల ఫిర్యాదు మేరకు శుక్రవారం లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చెరువులో నీటిని ఎట్టి పరిస్థితుల్లో తీయవద్దని ఇరిగేషన్ శాఖ డీఈ నర్సింగరావును సూచించారు.రైతులు త్యాగం చేసి భూములను



ప్రభుత్వానికి ఇవ్వడం వలనే, ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రైతులు తమ విలువైన భూములను ఇచ్చినప్పుడు వారిని గౌరవించడం నేర్చుకోవాలని, కంపెనీ ప్రతినిధులకు, స్థానికంగా ఉన్న ఏమైనా నిర్మాణ కాంట్రాక్టర్కు సమస్యలు వచ్చినప్పుడు స్థానిక రైతులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. రైతులు మెగా కంపెనీ సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రైతుల అనుమతి లేకుండా అక్రమంగా నీటిని తరలిస్తే, రైతులను ఇబ్బందికి గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెగా కంపెనీ ఏజీఎం దినేష్ సింగ్కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మందపల్లి అంజయ్య, చెట్ల కిషన్, ముదిగంటి పవన్ రెడ్డి, ఇనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి, కొల్లూరు రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో తప్పనిసరిగా ప్రతి టీచర్ డోర్ టు డోర్ సర్వే చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బడిబాటలో ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా డోర్ టు డోర్ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బడిబాట, పాఠశాలల పునప్రారంభంపై శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ 2025 -26 విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందుగానే జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల జిల్లా అధికారులకు, సమస్త మండల విద్యాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పాఠశాలను ఇప్పట్నుండే పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల



మౌలిక వసతులు, తరగతి గదులు, త్రాగునీటి వసతులు, టాయిలెట్ శుభ్రత, వంటగదుల శుభ్రత, వంట సరుకుల నాణ్యత లాంటి చర్యలు తీసుకోవాలని, కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా మెయింటైన్ చేసేలా చూడాలని అన్నారు. అదే విధంగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎంఈవోలు మానిటరింగ్ చేసినప్పుడే బడిబాట విజయవంతం అవుతుందని అందుకు ప్రతి శాఖ వారు సహకారం అందించాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాలు గల సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నట్లయితే వారికి డిఆర్డిఓ సహకారంతో సంబంధిత సర్టిఫికెట్లు ఇప్పించి రాబోయే ఎస్ఎస్ఎస్సిలో అందరు పాస్ అయ్యే విధంగా చూడాలని సూచించారు. సమావేశానికి జిల్లా విద్యాధికారి రాము, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సమస్త మండల విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్ బస్సుల ఫిట్ నెస్‌పై స్పెషల్ డ్రైవ్

## - జగిత్యాల డీటీఓ భద్రు నాయక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రైవేటు స్కూల్ బస్సుల ఫిట్ నెస్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామని జగిత్యాల డీటీఓ భద్రు నాయక్ అన్నారు. శుక్రవారం డీటీఓ భద్రునాయక్ విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం కాకముందే గడువులోగా ప్రయివేట్ పాఠశాలల బస్సులను విధిగా ఫిట్ నెస్ చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. నేటి వరకు ఇంకా 170 బస్సులు ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఫిట్ నెస్ ఉంటేనే బస్సులను రోడ్లపై తిప్పాలని లేనట్లయితే వాటిని సిజ్ చేస్తామని డీటీఓ హెచ్చరించారు. 15 ఏళ్ళు దాటినా బస్సులకు ఫిట్ నెస్ నిరకరిస్తున్నామని భద్రు నాయక్ తెలిపారు. ప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరని పేర్కొన్నారు. స్కూల్ బస్సులు రుట్లలోకి వెళ్తే డ్రైవర్ కేవలం డ్రైవింగ్ మాత్రమే చేయాలనీ పేరెంట్స్ కు స్కూల్ సమాచారం బస్సు అటెండరే మాట్లాడాలని, పిల్లల విషయంలో బాధ్యత అటెండర్దేనని స్పష్టం చేశారు. డ్రైవర్లు ప్రతి ఆరు



నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి స్కూల్ బస్సులో ఉండాలని డీటీఓ సూచిం చారు. డ్రైవర్ల వయస్సు 60 ఏళ్ల లోపు ఉండి, హెవీ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పిల్లలు బస్సు ఎక్కేప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై కొరడా ఝులిపిస్తామని భద్రునాయక్ హెచ్చరించారు. త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తామని డీటీఓ తెలిపారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## - జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అములు చేస్తు మహిళలను కోటశ్వరుల గా తీర్చి దిద్దే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆయా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో జగిత్యాల చొప్పదండి నియోజకవర్గాల లకు చెందిన మహిళా స్వయం సహాయక సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. అలీవ్



మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్టు అధికారిణి పద్మావతి అన్నపూర్ణ మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల ఐకేపీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దెందుకు ఏఎల్ఈఏపి (అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలెటరేటింగ్ ఎం ఎస్ ఎంఇ పెర్ఫార్మన్స్) లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సహకారం తో ఒకరోజు గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి ఔత్సహిక మహిళలకు పదిహేను రోజులు పరిశ్రమల నిర్వహణ, మార్కెటింగ్ నిర్వహణ తదితర అంశాలను,మెళుకవలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి,ఎపిడి చరణ్ దాస్, జిల్లా డిపియంలు భారతి, మల్లేశం, జిల్లా ఎపియం కె.చక్రవర్తి, మండల ఎపియం వి.గంగాధర్, ప్రాజెక్టు కొ ఆర్డినేటర్ ఎస్. అనిల్, కౌన్సిలర్ జీ. ప్రణీత, డి.యం.జీలు దాస్, సంతోష్, సీ.సీ.లు పి.గంగారం, బి. రవీందర్, బి. మరియా, జీ. శ్రీనివాస్, పి. సాగర్, జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల మండలాలకు చెందిన ఆయా యూనిట్ మహిళా సంఘాల సభ్యులు, వి.ఓ.లు తదితరులు హాజరయ్యారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**సూర్య మల్యాల**



భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు.శుక్రవారం మనాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన భూభారతి కార్యక్రమములో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు అందరూ వినియోగించుకొని వీరికి గల భూ సమస్యలను సంబంధిత అధికారులకు వివరించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్ర్యమంలో తహసిల్దార్ కె.వసంత, ఆర్ఐ డి.రాణి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**సూర్య మల్లాపూర్**



భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి తీసుకుంటున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని సాతారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును రైతులకు కల్పించిన హెల్ప్ డెస్క్,దరఖాస్తు స్వీకరణ కౌంటర్ సదుపాయాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించాలని హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా ఏర్పాటు చేసి దరఖాస్తు విధానాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన సదస్సులలో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు స్వీకరించారో సంబంధిత రికార్డులను పరిశీలించారు. మండల వ్యాప్తంగా రెండు బృందాలతో ఒక్కోరోజు రెండు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తులు పూర్తి స్థాయిలో స్వీకరించిన తర్వాత భూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివొ శ్రీనివాస్, తహశీల్దార్ రమేష్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పాఠశాలలో టిజిటి పోస్టులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల వారీగా ఖాళీగా ఉన్నాయనీ,ఇట్టి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ తోపాటు బి.ఏడ్, టిటీసీ, టిపిటి, హెచ్.పిటి చదివి, టెట్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అలాగే పిజిటి(పోస్ట్ గ్రాడ్యుయేషన్) పోస్టులు తెలుగు 2,ఇంగ్లీష్ 2,పిజిక్స్ 1,కెమిస్ట్రీ 1,బొటని 1,కామర్స్ 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ,ఇట్టి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి,బీఎడ్ చదివిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ నెల 11 వరకు ఇట్టి పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలనీ ఆయన తెలిపారు.

### వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి

# ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట

### - ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణరావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి ఆలయ శిఖర ధ్వజస్తంభ, రాజ గోపుర జయ విజయ సహిత గరుడాళ్వార్ పునః ప్రతిష్టా మహోత్సవ పుష్కర కుంభాభిషేకం వేడుకలు ఆలయ అర్చకులు కొండపాక లక్ష్మీ నరసింహా చార్యులు, శ్రీకాంత చార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు, రామాచార్యులు వేద మంత్రాలతో శుక్రవారం వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట చేశారు. పంచికట్ల రామాచార్యులు ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు అందుకున్నారు.స్వామి వారి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.40 లక్షలతో ఆలయ శిఖర, ధ్వజ స్తంభం రాజ గోపుర పునః ప్రారంభ పనులను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే విజయరమణ రావుకు ఒగ్గు డోలు వాయిద్యాలతో ఆలయ అర్చకులు పూర్ణ కుంభం స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు వేద మంత్రాలతో సత్కరించి స్వామి వారి ప్రతిమను అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, బొక్కల సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య, ముడుసు శ్రీనివాస్, ఇట్యాల సతీష్, తాళ్ళపల్లి రాజమౌళి, గాజుల సురేష్, నాయకులు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, శ్రీధర్, తూముల మహేష్, అశోక్, భక్తులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లలో మంథని పీఏసీఎస్ రికార్డ్ బ్రేక్

### - పెద్దపల్లి జిల్లాలోనే గత ఐదేళ్లలో మంథని పీఏసీఎస్ ద్వారా అత్యధికంగా ధాన్యం కొనుగోళ్లు

### - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయి ధాన్యం కొనుగోళ్లు జరిపి పాత రికార్డులు బ్రేక్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. జిల్లాలోనే మంథని పీఏసీఎస్ అధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ గత ఐదేళ్లలో అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు జరుపుతూ వస్తోంది. ఈసారి మంథని పీఏసీఎస్ 4 లక్షల 26వేల 860 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులను దళారుల భారి నుంచి ధగా పడకుండా కాపాడేందుకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సహకార సంఘాల ద్వారా ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా సహకార సంఘాల పటిష్ట అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని అన్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ గ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈసారి పక్కా ప్రణాళికతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు జరిపామని అన్నారు. రైస్ మిల్లర్లు గతంలో క్వింటాళ్కు రెండు మూడు కిలోల ధాన్యం కోత విధించేవారని, ఈసారి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మిల్లర్లు ధాన్యంలో ఒక్క గింజ కూడా కోత విధించకుండా చూశామన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ఈసారి ప్రశాంతంగా కొనుగోళ్లు జరిపామన్నారు. ఈ రబీ సీజన్ లో సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (35) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాల్లో సహకార సంఘం ద్వారా అత్యధికంగా ధాన్యం కొనుగోల్లు జరుపుతూ జిల్లాలో టాప్ లో నిలుస్తున్నామని తెలిపారు.ఈ రబీ సీజన్ లో విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.నరేష్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు, సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**సూర్య పాలకుర్తి**



మండలంలోని రాజీవ్ తండాలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ముగిసింది. గత మూడు రోజుల నుండి హోమంతో పాటు ఇతర పూజ కార్యక్రమాలను ఆలయ కమిటీ, తాండ అభివృద్ధి కమిటీ నాయకుడు ఇస్లావత్ సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఇస్లావత్ సమ్మయ్య ఇటీవలనే ఆలయానికి నూతన ద్వారాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా నవగ్రహాల ఏర్పాటుతో పాటు ఇతర ధ్వజస్తంభం ఏర్పాటు వైభవంగా జరిగింది. అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇస్లావత్ సమ్మయ్య తన సొంత ఖర్చులతో పాటు ఇతర దాతల సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో తాండవాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అలాగే తండాకు చెందిన వివిధ గ్రామాల్లో ఉన్న బంధువులందరూ పెద్ద సంఖ్యలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం తండాలో పండుగ వాతావరణాన్ని ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చింది. కార్యక్రమం విజయవంతం కొరకు అభివృద్ధి కమిటీ నాయకుడు సమ్మయ్యతో పాటు గుడి చైర్మన్ సారయ్య, కిషన్ రాజు ఫుల్ చంద్, గట్టయ్య, జగన్ తిరుపతి సురేష్ తదితరులు హాజరయ్యారు. కాగా అభివృద్ధి కమిటీ నాయకుడు ఇస్లావత్ సమ్మయ్య కార్యక్రమం విజయవంతంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

## జులై 7న ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం కార్యాచరణపై చర్చించారు. నెల రోజులపాటు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమిద్దామని ప్రతినబూనారు. నూతన కమిటీల ఏర్పాటుతో సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ, ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జ్ అంబాల నరేష్ మాదిగ, పల్లె బాపు, మడిపల్లి దశరథం, కొండల రాజేందర్, కాసిపేట రాజయ్య, కన్నూరి ధర్మేందర్, అగిమల్ల కొమురయ్య, తిప్పరాపు లక్ష్మణ్, కేక్కర్ల స్వామి పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనం నుండి విధులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంలోకి శుక్ర వారం గృహ ప్రవేశం చేశారు. ఇటీవలి కాలంలో ఎమ్మెల్యే విజయ రమణారావు పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా గోడ నిర్మాణం చేపట్టారు. పరిపాలనా సౌలభ్యం కోసం నూతన భవనం నుండి ప్రజలకు సేవలు అందించనున్నారు. కార్యక్రమానికి జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయితీ అధికారి వేణుగోపాల్, ఎంపీడీఓ శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ, సిబ్బంది సోగాల శంకర్, మాజీ ఉప సర్పంచ్ ఓదెల రాజు, ఇతర గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 15వ తేదీ నుంచి సమ్మెకు సిద్ధమైన సులబ్ కాంట్రాక్టు కార్మికులు

### - డైరెక్టర్ (పా) కొప్పులకు వినతిపత్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే సులబ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి సులభ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసును అందజేశారు. సింగ రేణి సంస్థలో పనిచేస్తున్న సుమారు 219 సులబ్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్, పిఎఫ్, వైద్యం, విడిఏ, ఎరియర్స్, చట్టబద్ధ హక్కులకై ఈ నెల 15 వ తేదీ నుంచి జరిగే నిరవధిక సమ్మె నోటీసు ను డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లుకి, సివిల్ హెచ్ఓడి వెంకటేశ్వర్లుకి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, సింగ రేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్. సంజీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం

-11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది- సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసు దేవ రెడ్డి

సూర్య మల్యాల

వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం , గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు.. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్థానిక బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. ముఖ్యంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని. ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. కొణిదెల రాజన్న. నేరెళ్ల శ్రవణ్ కుమార్. బొట్ల ప్రసాద్. కల్లేటి రమేష్. ముదిగంటి రాజు. రెడ్డి బోడిగ సురేష్. పిల్లి రాజశేఖర్. కటకం లత. అవుదుర్తి రమ. పొన్నం సాయికుమార్. సామ మైపాల్ రెడ్డి. కొను శ్రీనివాస్. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. నక్కా ఆనందం. భూసారపు మౌనిక్. కందుల వినోద్. గడ్డం నడిపి మల్లేశం. బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించిన ప్రభుత్వంకు కృతజ్ఞతలు

-టీ.పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

రాష్ట్ర కేబినెట్ నిర్ణయాల పట్ల తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు, పెన్షనర్ల డిమాండ్లపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు,త్రి సభ్య కమిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు,పెన్షనర్లకు 2 డి.ఏలు ఒకటి తక్షణమే,రెండోది 6మాసాల్లో ఇవ్వనుందన్నారు. ఇదే కాకుండా ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా




రూ.700 కోట్లకు తక్కువ కాకుండా క్లియర్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపిందన్నారు. ఉద్యోగుల,పెన్షనర్ల హెల్త్ స్కీం కోసం ట్రస్టు ను ఏర్పాటు చేయాలనే టీ.ఈ.జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని,ఆ మేరకు మెరుగైన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించా రన్నారు.ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను,తిరిగి సొంత జిల్లాలకు బదిలీలకు ఒప్పుకున్నారన్నారు. పెన్షనర్ల పెండింగ్ ప్రయోజనాలను ముందస్తుగా వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు, కే.సత్యనారాయణ, నారాయణ,పబ్బా శివానందం,రాజ్ మోహన్, బి.రాజేశ్వర్, వి.ప్రభాకర్ రావు, దేవేందర్ రావు,విజయ లక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి కళ్యాణ మహోత్సవం

- హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సూర్య,రాయికల్

మండలం లోని రామాజీపేట్ గ్రామంలో గ్రామ పెద్ద చెరువు వద్ద కొలువు దీరిన గంగా మాత ఆలయంలో గంగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం గంగపుత్ర సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా



జరిగింది.ఇట్టి మహోత్సవానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆర్మూరు నరేందర్,కోశాధికారి పందిరి శ్రీనివాస్,కార్యదర్శి పడిగెల రాజయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,మహేందర్ గౌడ్,రాజేశ్వర్ రావు,మోహన్ రెడ్డి,సుధీర్,మండ రమేష్,జగదీశ్వర్ రెడ్డి,హరీష్ రావు,రాజు,రాజేందర్, గంగపుత్ర సంఘం సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు

సూర్య మల్యాల

బీర్పూర్ మండలం నరసింహుల పల్లె గ్రామానికి మధు లత అనే మహిళ డెలివరీ కోసం జగిత్యాల లోని ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ కుటుంబ సభ్యులకు తెలిపారు



వారి కుటుంబ సభ్యులు మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు సంప్రదించంతో మండల కేంద్రానికి గుడేటి రవితేజకు ఫోన్ చేసి అడగడంతో వెంటనే స్పందించిన రవితేజ తో జగిత్యాలకు వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నట్టు దూడం రామాంజనేయులు తెలిపారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ గడువు ఆగష్టు -12 వరకు

సూర్య,రాయికల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2025-2026 విద్య సంవత్సరము అడ్మిషన్స్ కై ఆర్.సి.నంబర్: 459/బి1/టాస్/2025 తేది:05/06/2025 గల ఉత్తర్వులను తెలంగాణ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ జారీ చేసినట్లు తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిషన్ గడువు ప్రక్రియ ఈ జూన్ -12 నుండి ఆగష్టు -12 వరకు కలదని,ఓపెన్ టెన్త్, ఇంటర్ లో అడ్మిషన్ పొందగోరే అభ్యర్థులు మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్ లైన్ లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తు లను సంబంధిత స్టడీ సెంటర్ల లో సబ్ మిట్ చేయాలని, ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వ్యవసాయ సాగులో మెలకువలు పాటించాలి

సూర్య,రాయికల్

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం జగిత్యాల దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో వానాకాలం 2025 సాగులో మెలకులపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా ఏడిఆర్ శ్రీలత హాజరయ్యి మాట్లాడుతూ రైతులు ఒక వరి పంటనే కాకుండా,వివిధ రకాల పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు.అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు వానాకాలానికి వరి,మొక్కజొన్న రకాలు,వాటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం, పసుపు, మామిడిలోని యాజమాన్య పద్ధతులు,మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇంచార్జ్ డాక్టర్ డి ఏ రజనీ దేవి,శాస్త్రవేత్తలు డాక్టర్ ఇ రజనీకాంత్,డాక్టర్ బి శ్రీనివాస్,డాక్టర్ పి రవి,డాక్టర్ కే స్వాతి,ఏ ఈ ఓ సృజన, ఎఫ్ ఈ ఓ చైర్మన్ అత్తినేని శంకర్,ఎఫ్ ఈ ఓ డైరెక్టర్లు ఓరుగంటి రాజలింగం,బోజ్జా దేవేందర్ రావు,అత్తినేని రాజం,ఎంబారి వెంకటేష్,రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- తహసిల్దార్ బి రవీందర్

సూర్య పెగడపల్లి

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవా లని తహసీల్దార్ బి రవీందర్, నాయబ్ తాసిల్దార్ లాస్య శ్రీ




అన్నారు. మండలంలోని బతికపల్లి, నందగిరి రెండు గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రైతు భూ సమస్యల పరిష్కారం కోసం, అధికారులు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు ప్రవేశపెట్టిందని, రైతులు వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, సెక్రటరీ నిఖిల్ రెడ్డి, నాయకులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, శోభారాణి కృష్ణ హరి, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, చాట్ల ప్రశాంత్, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పోషకాలకనుగుణంగా పంటలు వేసుకోవాలి

- పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు రవి, స్వాతి

సూర్య జగిత్యాల ప్రతినిధి

మట్టి పోషకాలకు అను గుణంగా పంటలు వేసుకు ంటే అధిక దిగుబడులు వస్తాయని పొలాస వ్యవసాయ




యూని వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షలు నిర్వహించడం, పంటల సస్యరక్షణ ఏ విధంగా చేపట్టాలి ,చీడపీడ నివారణ కొరకు అధిక రసాయ నాలను వాడవద్దన్నారు. ఇష్టం వచ్చినట్లు రసాయనాలను పంటలలో పిచికారి చేయొద్దని వారు రైతులకు అవగాహనా కల్పించారు.శాస్త్రవేత్తలు సూచించిన విధంగా రైతులు నడుచుకోవాలని, మట్టి నమూనాల ప్రకారం ఏ ఏ పంటలు వేయాలో తెలుసుకుని వేస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని బుగ్గారం మండల వ్యవసాయ అధికారిణి అక్షిత రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవీద్, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్ , కారోబార్ రాజశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్, చిన్నాపూర్ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అడ్రియాల గని హెచ్ఎంఎస్ నూతన కమిటీ ఎంపిక

సూర్య సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ పరిధిలోని అడ్రియాల గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కు హెచ్ఎంఎస్



జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొత్త కమిటీని ఎన్నుకోవడంలో ఉద్దేశ్యాన్ని మరియు కార్మికులకు ఏ విధంగా ఉపయోగపడాలో కొత్త కమిటీకి దిశా నిర్దేశం చేశారు. ఈ గేట్ మీటింగ్ లో కొత్తగా ఎన్నుకున్న కమిటీ బ్రాంచ్ సెక్రటరీగా మహేష్, ఫిట్ సెక్రటరీ రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ ముత్యం పవన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగు అంజి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు గోశిక శ్రీకాంత్, నవీన్ కుమార్, అజయ్ హుస్సేన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సోషల్ మీడియా రవికుమార్, ట్రెజరర్ దస్తగిరి, సెంట్రల్ కమిటీ సభ్యులు గొసిక అశోక్, ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ గుత్తి శాంతి స్వరూప్, ఇతర కమిటీ సభ్యులు ఉప్పు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ల పునర్విభజన ప్రక్రియపై

# అభ్యంతరాలు తెలియజేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు, తెలుపుతూ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు. ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్‌గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి. ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000, 3000 మాత్రమే ఉన్నాయి. మరికొన్ని డివిజన్లో 7000, 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను, నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బడిబాటతో ప్రభుత్వ బడులు పిల్లలతో నిండాలి

### - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**




ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులు పిల్లలతో నిండాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరి పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని కమిషనర్ సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లల కోసం అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు. ఉచితంగా బట్టలు, పుస్తకాలు ఇవ్వడమే కాకుండా మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి వాటిని బలోపేతం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు సైతం బడిబాటను విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. తిరుమల, మాజీ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, ఉపాధ్యాయులు ఆసియా, పల్కల ఈశ్వర్ రెడ్డి, రోజా రాణి, ముక్తవరం మాధవి లత, బత్తిని మారుతి ప్రసాద్, ఇమ్మడి సంపత్ కుమార్, పిల్లి శ్రావణి, లావుద్య శ్రీనివాస్, ఎర్రబెల్లి స్వామి రావు, మ్యాక రాములు, కందుకూరి శోభా రాణి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వోడపెల్లి అజయ్, వినీత, షబ్బీర్, సీఆర్పీలు రంగు దామోదర చారి, అమరేందర్ గౌడ్, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యం కోసం కృషి...

**- నూతన బస్సు షెల్టర్ నిర్మాణం ప్రారంభం**

**- కొత్త మోహన్ పటేల్ ఎల్ఐసి చైర్మన్ క్లబ్ లైఫ్ నెంబర్**

**సూర్య రామడుగు**




ప్రయాణికుల సౌకర్యార్థం కోసం కీ.శే కొత్త లింగయ్య పటేల్ జ్ఞాపకార్థంగా నూతన బస్సు సెంటర్‌ను నిర్మించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం షానగర్ గ్రామంలోని కొత్త లింగయ్య పటేల్ జ్ఞాపకార్థం తన కుమారుడైన కొత్త మోహన్ పటేల్ ఎల్ఐసి చైర్మన్ క్లబ్ లైఫ్ మెంబర్ తన సొంత స్థలంలో దాదాపు 1.5 లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం కోసం నిర్మించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షా కాలం,వేసవికాలంలో విద్యార్థులు మహిళలు వృద్ధులు బస్సెల్టర్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ తన దృష్టికి రావడంతో షా నగర్ చౌరస్తా కూడలిలో తన సొంత స్థలాన్ని వెచ్చించి నూతన బస్సు సెంటర్‌ను నిర్మించి ప్రారంభించడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, మన్నె సురేందర్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కొత్త అజయ్ కుమార్ పటేల్, కొత్త తిరుపతి పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా పశువులకు ఆరోగ్య పరీక్షలు, వెరిఫికేషన్ సర్టిఫికెట్ల పంపిణీ

**సూర్య కరీంనగర్**



బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టామని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బొమ్మకల్ ప్రాంతంలోని రజ్వీ చమాన్, విజయనగర్ కాలనీలలో ఉన్న పశువధశాలలకు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్లను తీసుకొని వెళ్లి, సుమారు 100 పశువులను ఆరోగ్య పరీక్షలు చేయించారు. పరీక్షల అనంతరం, పశువుల ఆరోగ్యం, వయస్సు, ఇతర ఆరోగ్య పరిస్థితులను బట్టి వధకు అనుమతి ఉన్న వాటికి సంబంధించిన యజమానులకు వెరిఫికేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా, ముస్లిం మత పెద్దలతో పశువధలకు సంబంధించిన చట్టపంమైన నిబంధనల గురించి క్లుప్తంగా వివరించారు. పశువులను వధించాలంటే తప్పనిసరిగా పశువధశాలల్లోనే వధించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు, పోలీస్ సిబ్బంది, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ పక్షాన పాల్గొన్న వారందరికీ ముందుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## జూన్ 8న కరీంనగర్‌లో ఎడ్యుకేషన్ ఫేర్

**సూర్య కరీంనగర్**




తెలంగాణ విద్యా సమితి, టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో జూన్ 8వ తేదీ, ఆదివారం అస్త్ర కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఎడ్యుకేషన్ ఫేర్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ యూనివర్సిటీలు, కాలేజీలు పాల్గొంటున్నాయి. విద్యార్థులు నేరుగా వారికి నచ్చిన యూనివర్సిటీ /కాలేజీలో ఇంజనీరింగ్, మెడిసిన్, ఇతర కోర్సులలో స్పాట్ అడ్మిషన్ పొందవచ్చును. ఈ సదవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ ఆరేల్లి శ్రీనివాస్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరిక్రిష్ణ హాజరూకానున్నారని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



వీణవంక నూతన ఎస్ఐగా ఎ.తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ తోట తిరుపతిని కమిషనరేట్‌కు బదిలీ చేశారు. కరీంనగర్ సిటిసిలో పని చేసిన తిరుపతి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, మధ్యవర్తులు లేకుండా ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్ స్టేషన్ రావచ్చన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బండి సంజయ్

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని బీజేపీ సీనియర్ నాయకులు డబుల్ కార్ రాజు ద్వితీయ కుమారుడి రిసెప్షన్‌కి కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, మండల అధ్యక్షులు మోడీ రవీందర్, మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సూర్య కొత్తపల్లి**

ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. విద్య సంవత్సరం కొద్ది రోజుల్లో ప్రారంభం అవుతుందని కావున త్వరితగతిన ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎల్ఎండి నూతన ఎస్ఐ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ అధికారిగా నూతనంగా బదిలీపై వచ్చిన కే. శ్రీకాంత్ ఎస్ఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించినారు.

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి - తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశా లల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో



జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజే యాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన ్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ



సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందేలా

# ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ
- పాఠశాలల్లో డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలు వసతులు తల్లిదండ్రులకు తెలియచేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లా వ్యాప్తంగా తేదీ జూన్ 6 నుండి 19 వరకు జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశా లలో విద్యార్థుల నమోదు శాతం పెంపొం దించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యా యులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకో వాలని, ముఖ్యంగా బాలికల



ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు విద్య పట్ల ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల



పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవా లని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకు ంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత ,విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

- ప్రజలు రెవెన్యూ సదస్సులనుసద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య,రాయికల్**



భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని,ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.రాయికల్ మండలం లోని వీరాపూర్,ధావన్ పల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు.వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని,భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం సదస్సులో అధికారులు పాటిస్తున్న నియామాల్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,రాయికల్ తహసిల్దార్ నాగార్జున,ఆర్.ఐ లు పద్మయ్య,దేవదాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని కాంక్షించేదే కాంగ్రెస్ ప్రభుత్వం.

- రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం గైడ్‌గా పని చేస్తా
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



అప్పులతో ఏర్పడ్డ ప్రభుత్వం అయినా అభివృద్ధి ఆగలేదని,దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణి భూ సమస్యలకు మూలం అయితే,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి "భూభారతి" చట్టం రూపొందిం చిందని అన్నారు.ప్రజల నుంచి అభిప్రాయా లను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు. గత ప్రభుత్వం 2017 డిసెంబరులో రెవెన్యూ అధికారుల ఇష్టానుసారంగా ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళన చేసి,రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు.నూతన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అండగా ఉండి న్యాయవాదిగా తాను న్యాయ సలహాలు అందిస్తానని ఒక గైడ్ గా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 12 సంవత్సరాల పైబడి నిరంతరం సాగులో ఉన్న రైతులకు పట్టా చేసుకునే అవకాశం గత ధరణిలో లేని నూతన చట్టం (సిపిసి) కల్పించిందని అన్నారు. గతంలో రేషన్ కార్డు కలగా మిగిలిందనీ,రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన 9 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హతకు అనుగుణంగా,రాజకీయాలకు అతీతంగా, ఆర్భాటాలు లేకుండా రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింద న్నారు. కేంద్ర ప్రభుత్వం కనీసం వరికి 2500 మద్దతు ధర కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్, షాకీర్,పొన్నం శ్రీకాంత్,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్,కొత్త పెల్లి గోపాల్,రవీందర్,జగదీష్,బాపురపు రాజీవ్,అశోక్,రాజేష్,సంతోష్,నరసింహారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే ఆదర్శం సింగరేణి

**-సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు**

**-కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికే ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. ఇటీవల ప్రమాద ంలో మృతి చెందిన మణుగూరు కు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ విశ్వకర్మ సతీమణి హరి దేవి విశ్వకర్మకి శుక్రవారం కొత్తగూడెం హెడ్డాఫీసులో కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎండీ తన సందేశం ఇచ్చారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి కోటి రూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల




వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు.సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాద బీమా పథకాన్ని అస్సాం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమల్లోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని, అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకు వారితో మాట్లాడి శాలరీ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. కొత్తగూడెంలో మృతుడి కుటుంబీకులకు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్) కొప్పుల వెంకటేశ్వర్లు, ఎస్.బి.ఐ. డీజీఎం సత్యనారాయణ కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును హరిదేవి విశ్వకర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు , జీఎం(ఆర్సీ) నికోలస్, జీఎం(వెల్ఫేర్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్ వో డీ (ఈఈ సెల్) ఎ.జె.ఎం.మురళీధర్, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వీ రమణమూర్తి, ఎస్.పీతాంబరరావు,సునీల్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలోని మూలసాల జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమంలో ఇంటింటింటికి తిరిగారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ఎస్సారెస్పీ కెనాల్ ప్రాంతానికి ఉపాధ్యాయులు వెళ్లి కూలీలలో ప్రభుత్వ విద్య పట్ల భరోసా కల్పించారు. ఉన్నత విద్యార్హతలు కలిగి, సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన వల్లనే పిల్లల్లో విద్యా వికాసం జరుగుతుందని తెలిపారు. దశాబ్దాల బోధనా వృత్తి అనుభవం గల ఉపాధ్యాయుల సేవలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చేరి పిల్లలు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, సమ దుస్తులు, మధ్యాహ్న భోజనం



సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావీద్, ఉపాధ్యాయులు దెబ్బెట రాములు, కూకట్ల తిరుపతి, లోకె సదానందం, అంకతి సంజీవ్, సాధుల వెంకటేశ్వర్లు, బాదం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ప్రధాని మోదీ పాలనలో ప్రపంచంలో అత్యంత శక్తివంత 4వ దేశంగా భారత్ ఎదిగిందని బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ అన్నారు. ప్రభుత్వం -సంకల్పంతో సాకారం సహా వివిధ పార్టీ కార్యక్రమాల మండల శాఖ కార్యశాల



పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని యావ ద్దేశం ప్రధానమంత్రికి అభినందలు తెలుపుతోందని అన్నారు. కార్య క్రమంలో నాయకులు పోల్సాని సంపత్ రావు, తంగెడ రాజేశ్వర రావు, బూత్ అధ్యక్షులు బాసాని లక్ష్మణ్, వేల్పుల సత్యం, ప్రమోద్, గడ్డం వెంకటే శ్వర్లు, అట్ల కుమార్, గడ్డం మారుతి, సుబ్బారెడ్డి, శివయ్య, మామిడి ఉమేష్, రేండ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆర్ఐ పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఆర్ఐ అడ్మిన్ గా విధులు నిర్వహిస్తున్న దామోదర్ కుటుంబ సమేతంగా శుక్రవారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. అర్చకులు జయంతి శర్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు పర్యావరణ పరిరక్షణలో ఉత్తమ అవార్డు

**-అభినందించిన సిఅండ్ఎండి, డైరెక్టర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు పర్యావరణ పరిరక్షణ (ఎన్విరో లెమెంట్) లో ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డు లభించింది. వరల్డ్ ఎన్విరోలెమెంట్ డే-2025 సందర్భంగా గురువారం సాయంత్రం కొత్తగూడెం లో సిఅండ్ఎండి ఆదేశాలతో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పా అండ్ పిపి), ఓసీపీ-1 ఎన్విరోలెమెంట్ డిజిఎం కొలాంగూరి కిషన్ కు అందించారు. ప్రాజెక్ట్ పరిధిలో బొగ్గు తీయడమే కాదు...ఎన్విరోలెమెంట్ కండిషన్స్(ఈసి) సూచనల ప్రకారం పర్యావరణ పరిరక్షణ పై దృష్టి సారించి సక్సెస్ అయ్యారు. ప్రాజెక్ట్ లో 12 ట్యాంకర్ల ద్వారా దుమ్ము, ధూళి రాకుండా నీటిని చల్లించడం, సైలో, సి హెచ్ పి ప్రాంతంలో 8 మోటార్ల ఎత్తు, 450 మీటర్ల పొడుగుతో వెర్టికల్ విండో బ్యారియర్ ఏర్పాటు, మూడెంచల విధానంతో ప్లాంటేషన్ ఏర్పాటు, రూ.4.46 కోట్ల రెమిడేషన్ ప్లాన్ కింద ఎన్విరోలెమెంట్ చర్యలు, 236 హెక్టార్లలో 7 లక్షల మొక్కల పెంపకం జరుగుతుంది. సుమారు 125 ఇంకుడు గుంతల నిర్మాణం జరిగింది. ఇలా అనేక చర్యలు చేపట్టడంతో ఈ అవార్డు దక్కిందని గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఆర్జీ-3 ఇంచార్జ్ జీఎం, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు, జీఎం (సీపీపీ) ఐత మనోహర్, ఎన్విరాన్మెంట్ జీఎం సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఎస్ఓటు జీఎం ఎం.రామ్మోహన్, ఏరియా ఈ&ఎం ఏజీఎం వై. వి.శేఖర్ బాబు, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పార్థిరెడ్డి.రాజిరెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, అధికార ప్రతినిధి బి.సుదర్శనం, జక్కుల దామోదర్ రావు, పింగిళి సంపత్ రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ లో యోగా దశాబ్ది ఉత్సవాలు

**సూర్య ఓదెల**

అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పొత్కపల్లి ఆధ్వర్యంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపినారు. ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ యోగా మన దైనందిన జీవితంలో చాలా ఉపయోగపడుతుంది రోజు యోగా చేయడం వలన మనసు స్థిరంగా ఉండటం తో పాటుగా మానసిక రుగ్మతలు తగ్గి బీపీ ,షుగర్ అదుపులో ఉంటాయి అన్నారు. నడుము నొప్పి, కీళ్ల నొప్పులు , సయాటికా, థైరాయిడ్ ఇతర శారీరక వ్యాధులు కూడా తగ్గుతాయి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ దీకొండ రమేష్ , ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆర్ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది, యోగ శిక్షకులు అవినాష్ , రాజమల్లు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ

**- ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్ల లకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపం చాయతీ పరిధిలోని ఊశన్నపల్లి



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాటలో భాగంగా ఇంటింటి సందర్శన కార్యక్రమం నిర్వహించారు.కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు ఉద్యోగం, విద్యా, ఉపాధి రంగాల్లో అధికంగా అవకాశాలుంటాయని ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్ లు అన్నారు. గ్రామంలోని పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు.ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు అన్ని అంశాల్లో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారని, పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "బెస్ట్ స్కూల్ అవార్డు", జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా "చాంపియన్ స్కూల్ అవార్డు" అందుకున్నట్లు వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమలో హెచ్.ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కదురు మానస సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యువత అధ్యక్షులు నోముల కిరణ్ యాదవ్, కొమ్ము నరేష్, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు

**- బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సకల సౌకర్యాలు అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించా లని తల్లిదండ్రులను ఎంఈఓ సిరిమల్ల మహేష్ కోరారు. శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి ఈనెల 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి మహేష్ కోరారు. బడిబాట నిర్వహించిన కూనారం గ్రామంలోని కూడలిలో సమావేశాలు నిర్వహిస్తూ డోర్ టు డోర్ సందర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని డిజిటల్ బోధన వివిధ రకాల కృత్యాధార బోధనల ద్వారా బోధన జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పరచిందని మధ్యాహ్న భోజనం ఉచిత యూనిఫాం ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్కులు తోపాటు అనేక రకాల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని గత సంవత్సరం 10వ తరగతి వార్షిక ఫలితాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలు అద్భుతమైన ఫలి తాలు సాధించాయని పేర్కొన్నారు. మండలంలో అన్ని పాఠశాలల్లో కూడా ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

## - గాలిపల్లిలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ ఫారుఖ్

సూర్య, ఇల్లంతకుంట




సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రతి ఏటా పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఇల్లంతకుంట తహసీల్దార్ ఫారుఖ్ అన్నారు. శుక్రవారం మండలంలో అన్నీ గ్రామాల్లో ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి పాఠశాలల ఆవరణల నుండీ గ్రామాల్లో బడిబాట ర్యాలీలో ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య, పదిలో వందకు వంద శాతం ఉత్తీర్ణత, అనుభవం గల ఉపాధ్యాయుల విద్యాభోధన, తదితర అంశాలపై ప్లా కార్డులు చేతపట్టి అవగహన కల్పించారు. అనంతరం గ్రామసభల సమావేశంలో ఈ సందర్భంగా తహసీల్దార్ ఫారుఖ్, మండల విద్యాధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్ లు వేర్వేరు గ్రామాల్లో మాట్లాడుతూ తోలుత 2025-26 విద్యా సంవత్సర తల్లీదండ్రులకు స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తికి నిజమైన తరగని సంపద నాణ్యమైన విద్య మాత్రమేనని, సామాన్యుడిని,అ సమాన్యుడిగా తీర్చిదిద్ది సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని ఇచ్చేది ఇచ్చేది విద్య మాత్రమేనని, అందుకు ప్రభుత్వ పాఠ శాలల నేనని అవి విద్యార్థుల రాకకై అన్నీ వసతులతో సిద్ధంగా వున్నాయ న్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, క్రీడా కార్యక్రమాల నిర్వహణ, విశాల మైన తరగతి గదులు,కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ భోధన, విద్యార్థులకు ఏస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో జాతీయ స్థాయి కి ఎంపికైన ట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి వుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ లు బట్టు పద్మ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మేకల పావని, ఉపాధ్యా యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతి నిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11ఏళ్ళు పూర్తి

## - సంకల్ప కార్యక్రమాలను విజయవంతంకు కృషి చేయాలి

సూర్య,ఇల్లంతకుంట



భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ చారిత్రత్మాక విజయాలు సాధించి 11 ఏళ్ళు పూర్తి చేసుకోన్న సందర్భంగా గ్రామ గ్రామాన సంకల్ప సాకారం పేరిట చేపట్టబోయే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని బిజెపి ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల కార్యశాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆడిచర్ల రాజు మాట్లాడుతూ2014, 2019, 2024లో వరుసగా మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వమని, గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టిందన్నారు. జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ సూచించిందని తెలిపారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆపరేషన్ సింధూర్ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీకి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్, గజ్జల శ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మండల నాయకులు దాసరి యాదగిరి, చిమ్మనగొట్టు శ్రీనివాస్, క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్,లంకోజు చంద్రం, భూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్, కుడుముల శ్రీహరి, మారవేణి రాజు, సుధగోని శ్రీకాంత్, బూత్ కార్యదర్శి తొంటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# వల్లంపట్ల రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

సూర్య, ఇల్లంతకుంట.

మండలంలోని వల్లంపట్ల గ్రామ రైతుల ఎదుట శాస్త్ర వేత్తలు వినూత్న అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రైతులకు మేలైన సాగు పద్దతులపై అవగాహనతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం & బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల,జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, కూరగాయలు పూల సాగు సబ్సిడీ వివరాలను వివరించారు. రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ కళాశాల వారునేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, మట్టి పరీక్షలు- ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారిణి లత, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. పి మాధవి,డా. టి.అరుణ్ బాబు,మండల వ్యవసాయ అధికారి సురేష్, ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్,వ్యవసాయ విస్తరణ అధికారులు రవళి,జ్యోతి, అర్చన, లలిత, గంగ,అభిషేక్, అర్చన ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

## బడిబాట రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - మండల విద్యాధికారి సి హెచ్. శ్రీనివాస్ గౌడ్

సూర్య, ఇల్లంతకుంట

ప్రభుత్వం చేపట్టిన బడి బాట కార్యక్రమంలో రోజువారి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రోజు వారి కార్యక్రమాల వివరాలు 7న ప్రతీ ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాలి. 8 నుంచి 10 వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం,అంగన్వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ఔట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 11న ఈ నెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించిన కార్య క్రమాలపై సమీక్ష నిర్వహించాలి. 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభిం చాలని, అదే రోజు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం లను అందించాలి. 13న సామూ హిక అక్షరాభ్యాసం, బాలల సభ,16న ఎఫెఎల్ ఏన్ & ఎల్ఐపి దినోత్సవం నిర్వహించాలి. 17న విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. 18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివ రించాలి. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు.

## విద్యతో ఉన్నత శిఖరాలకు ఏదుగవచ్చు

### - కమాన్‌పూర్ ఎస్ఐ రవళి

సూర్య, సెంటినరీ కాలనీ



విద్యతో ఉన్నత శిఖరాలకు ఏదుగవచ్చని కమాన్ పూర్ ఎస్ఐ రవళి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో పదవతరగతి మార్చ్ 2025లో 500కి పైగా మార్కులు సాధించిన వైద్య శ్రీ వరుణ్ (572), పెనగొండ హార్థిక్ (562), కొయ్యడ అక్షిత(554), కుమ్మం హర్షవర్ధన్ (553), తాళ్ళ ఆదిత్య(520)లను కమాన్ పూర్ ఎస్ఐ రవళి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుజాత, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పోల్ దాసరి సాయి కుమార్, మాజీ ఎంపీటీసీ శవ్వ శంకరయ్య, ఆదర్శ నగర్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ పుష్పలత, విఓఏ ప్రేమలత, కారోబార్ భూమయ్య, బీజేపీ నాయకులు బర్ల రమేష్, సదానందం పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్ట లక్ష్యం

### - తహసీల్దార్ ఫారుఖ్

సూర్య, ఇల్లంతకుంట




భూభారతి 2025 చట్టం అమలులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సుల్లో భూ భారతి చట్టం యొక్క లక్ష్యమని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఫారుఖ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జంగంరెడ్డిపల్లే,గాలిపల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు కొనసాగాయి. ఈ సందర్భంగా భూ యజమానుల భూమి రైతుల తమ రికార్డు లో తప్పు లు వుంటే అర్హత కలిగి వుంటే సరిచేసే అవకాశం వుంటుందని రైతులు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. జంగం రెడ్డి పల్లే, గాలిపల్లి గ్రామాల్లో రైతులు సమస్యలపై అర్జీలు చేసుకోగా అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,ఆర్ఐలు సురేష్, శశి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలంలోని పల్లిమక్త, ధర్మా రం గ్రామాల్లో గామా ఫౌండేషన్ చారిట బుల్ ట్రస్ట్ పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ దడిగే తిరుపతి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉన్న పేదలకు మూడు నెలల పాటు సరుకులను అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ గుర్రం బాలాగౌడ్,మండల హెల్త్ న్యూట్రిషన్ కో ఆర్డినేటర్ స్వామి,మండల కోఆర్డినేటర్ అసరి దేవరాజు,గ్రామ కో ఆర్డినేటర్ బాలరాజు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా లా సెట్ పరీక్షలు

సూర్య, సెంటినరీ కాలనీ



సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాలలో శుక్రవారం లా సెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 100 మందికి 61 మంది, మధ్యాహ్నం 100 మంది కి 50 మంది, సాయంత్రం 79 మందికి 66 మంది పరీక్షలు వ్రాసినట్లు ప్రిన్సిపాల్ డా.బులుసు విష్ణు వర్ధన్ తెలిపారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మోదీ పాలనలో దేశానికి ప్రత్యేక గుర్తింపు వస్తుంది

## - సంకల్ప సాకార జిల్లా ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్

**సూర్య తిమ్మాపూర్**

భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలనలో భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందని సంకల్ప సాకార జిల్లా ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్ పేర్కొన్నారు. 11 ఏళ్ల నుండి భారత ప్రభుత్వం సాధించిన విజయాలపై సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మహాత్మనగర్ లో నిర్వహించిన మండల బీజేపీ కార్యకర్తల సమావేశం లో తెలియజేసారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో



చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశ-దశ మారిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు బలమైన సైన్య సంకేతాన్ని జారీ చేసిందని తెలిపారు. జాతీయ,రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో సంకల్ప సాకార కార్యక్రమాలలో ప్రతి గ్రామం లోని బిజెపి శ్రేణులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద కార్యకర్తలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కన్వీనర్ లు బూట్ల శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి సాగర్, అన్నాడి రమణారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, మాడిశెట్టి నరేష్, సుద్దాల సతీష్, ఉప్పులేటి జీవన్, చిందం అంజి, తదితరులు పాల్గొన్నారు.




## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఫ్రెషర్స్ డే

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో తేదీ 6-6- 2025 రోజున ESTRELLA-2k25 పేరిట ఫ్రెషర్స్‌డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈసీఈ విద్యార్థులందరూ ప్రస్తుత ఎలక్ట్రానిక్స్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మెంబర్స్ ఆఫ్ ద సొసైటీ సిహెచ్.ప్రకాష్ రెడ్డి, వి.వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఏ. వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య - పెద్దపల్లి రూరల్**

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ వేసవి శిక్షణ ముగింపు

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ శుక్రవారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వాలీబాల్ శిక్షకులు సంకే ఆశాలు గత నెల రోజుల నుండి వాలీబాల్ క్రీడాకారులకు మెలుకువలు నేర్పిస్తూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ గుడ్లు పాలు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పలువురు వ్యక్తులు దాతలుగా నిలిచి మానవతా వాదముచాటుకున్నారు.. కరీంనగర్లోని ఆక్సిజన్ సెంటర్ నిర్వాహకులు నరేష్ అనే వ్యక్తి క్రీడాకారులకు 40 టీ షర్టులను ఉచితంగా పంపిణీ చేశారు పంపిణీ చేశారు. శుక్రవారం ముగింపు కార్యక్రమములో భాగంగా సీనియర్ క్రీడాకారులు శిక్షణ క్రీడాకారులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సయ్యద్ బర్కత్ అలీ పంజాల శ్రీనివాస్ తోట కృష్ణ బసరవేణి తిరుపతి బసరవేణి లక్ష్మణ్ ఇమ్రాన్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదలకు ప్రభుత్వం సకారం.

### - ఎంపిడిఓ. శశికళ.

**సూర్య. ఇల్లంతకుంట**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల తో ప్రభుత్వం సకారం అందిస్తుందని ఎంపిడిఓ శశికళ అన్నారు. శుక్రవారం మండలం లోని సోమారంపేట, పత్తికుంటపల్లె, ముస్కానిపేట గ్రామాల్లో నిరుపేదలకు ప్రభుత్వం మంజూరి చేయగా లబ్ధిదారుల ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమారంపేట లో మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి, పత్తికుంటపల్లె, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, ముస్కానిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డిలు కలిసి పనులను ప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎల్మపెల్లి రేణుక, బోయిని పద్మ, బట్టు రేణుక, జుట్టు రాజమణి లకు ముగ్గువేశారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ శ్రీజ, కార్యదర్శి సాయిసుధ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి, జుట్టు నగేష్, ఎగుర్ల కనుకయ్య, అలువాల పద్మయ్య, బోడ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

### - పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మొక్కలు నాటిన రవీందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రవీందర్ రావు దంపతులు కరీంనగర్లోని వారి నివాసంలో మొక్కలు నాటి అనంతరం హనుమాన్ ఆలయంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోయినపల్లి మండలం తడగొండలోని పోశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు అనంతరం హరిత ప్రేమికులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత హారం లో భాగంగా మొక్కలు నాటారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దంపతులు , బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు రవీందర్ రావు ను కలిసి పుష్ప గుచ్చాలు, పూల బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య , మాజీజెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాములు మాజీ సర్పంచ్ చిందమ్ రమేష్ మాజీ మండల అధ్యక్షులు మల్లేశం , మండల బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్, రమేష్, సాగర్ , రాజు, కమలాకర్, రాజేష్ ,మహిపాల్ , కనుకయ్య, తిరుపతి, వెంకటేష్, రామస్వామి, నారాయణ, లక్ష్మారెడ్డి, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

**సూర్య, వీణవంక**



బడి ఈడు వయస్సు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుశారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లైతే శిక్షణ పొంది ఉపాధ్యాయులతో బోధన, ప్రశాంత వాతావరణం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫాం అందిస్తామని ఆయా గ్రామాలలో ఉపాధ్యాయులు బడి బాట నిర్వహించారని తెలిపారు.

## గిరిజన విద్యార్థులు బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో గిరిజన విద్యార్థులకు 2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ లో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు నూతనంగా 5 సీట్లు కేటాయించారని, ఇందులో 3 వ తరగతిలో లంబాడ బాలికలకు 1, బాలురకు 1, గోండు బాలురకు 1 కేటాయించిన్నట్లు వివరించారు. 5 వ తరగతిలో ఎరుకల బాలురకు 1, 8 వ తరగతిలో లంబాడ బాలికలకు 1 చొప్పున కేటాయించామన్నారు. అభ్యర్థులు జగిత్యాల జిల్లాకు చెందినవారై ఉండి వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారు రూ 1,50,000 అర్బన్ ఏరియాలో నివసించే వారు రూ 2,00,000 ఆదాయం మించరాదన్నారు. ధరఖాస్తులు, తగు ధ్రువ పత్రాలు ఈ నెల 9 నుండి 17 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. తర్వాత వచ్చే ధరఖాస్తులు స్వీకరించబడవన్నారు. 20 వ తేదీ రోజు విద్యార్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని వివరించారు.

## బడిబాట కార్యక్రమం...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో బంగిరెడ్డి తండ ఎంపీపీ ఎస్ పాఠశాల స్కూల్ డెవలప్మెంట్ కమిటీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. తిరుపతి జాదవ్, ఎం. కావేరి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లావణ్య, ఏఎంసి డైరెక్టర్ సంతోష్ నాయక్, ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు . ఈ కమిటీ కి గౌరవ సలహా దారులుగా బానోతు రవి నాయక్ మాజి సర్పంచ్ సీతారాంనాయక్ తండ, భూక్యా శ్రీనివాస్ నాయక్ మాజి సర్పంచ్ జవహర్లాల్ నాయక్ తండ చైర్మన్ గా అజ్మీరా నవీన్ నాయక్, వైస్ చైర్మన్ గా భూక్య గజనలాల్, కార్యదర్శి గా బుజ్జగారి రాకేష్ గౌడ్, కోశాధికారి భూక్య రమేష్, కమిటీ సభ్యులు గా సరిత, మమత, బన్నాజీ, గోవర్ధన్, అనిత, లలిత, మానస, మంజుల ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు దేవేందర్ అంగన్వాడీ ఉపాధ్యాయులు రమాదేవి, మంజుల, ఏఎన్ఎం మంజుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వయం కృషితో ఉపాధి మెరుగు పరుచుకోవాలి

## -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ 08 :** స్వయం కృషితో ఉపాధి మెరుగు పరుచుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్డు (నాగేపల్లి) లో విజయ మసాలా దుకాణం హోల్ సేల్ అండ్ రిటైల్ ,జనరల్ స్టోర్ కిరాణం ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా షాపు యజమాని అయిన మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ కు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రామగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్,



రైతుబంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్ యాదవ్, మాజీ సర్పంచులు మైదం కుమార్, బడికెల విజయ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, వేగోళపు భాను గౌడ్, మల్ల గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల శంకర్ మాజీ ఎంపిటిసి ధర్మల సంపత్, మాజీ ఉపసర్పంచ్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్ (టెంట్) మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్ , అసం తిరుపతి బొద్దు తిరుపతి, పోలు మల్లయ్య,మట్ట రాజు, కాటా అనిల్, పోలు సంతు,దొమ్మటి కిరణ్, దుద్దిల్ల రాజు, మారగోని వెంకటస్వామి, అడప సుధాకర్, కొండవేన ప్రభాకర్, కొండవేన అశోక్, కొండవేన సుధాకర్, డాక్టర్ జగన్, గండి సత్యనారాయణ,మట్ట ఓదెలు,పోలు రమేష్, పిట్టల అనిల్ ,వేగోళపు సాయి, పొన్నం శ్రీధర్ ,పోలు రాజయ్య, తీగల కనకయ్య, తీగల కనకయ్య గుంజపడుగు, తీగల శంకరయ్య పెగడ శంకర్ ఉడుత లింగయ్య, కొండవేన సాయి, వేగోళపు అనిల్, కన్నూరి కిరణ్ తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కరీంనగర్లో టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని త్వరగా నిర్మించాలి

## - చైర్మన్ బిఆర్ నాయుడును కోరిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య, కరీంనగర్**



తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని త్వరగా నిర్మించాలని సదరు దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం బీఆర్ నాయుడును హైదరాబాదులో కలిసిన వినోద్ కుమార్ కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన దేవస్థానం గురించి వివరించారు. 31 మే 2023 నెలలో ఆలయ నిర్మాణానికి అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తోపాటు నేను, మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ తదితరులు టీటీడీ వేద పండితుల మధ్య వైభవంగా భూమి పూజ నిర్వహించామని, అయితే ఆ తర్వాత ఆలయ పనులు ముందుకు సాగలేదని, బీఆర్ నాయుడుకు వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్లో అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తామని అప్పటి అధికారులు హామీ ఇచ్చారని, అందుకు అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించామని, ఇక్కడ శ్రీవారి ఆలయాన్ని నిర్మించినట్లయితే అనేక జిల్లాల భక్తులకు కొంగుబంగారంగా మారే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ త్వరలో ఆలయ నిర్మాణం పనులు చేపడుతామని వినోద్ కుమార్ కు హామీ ఇచ్చారు.

# ఉద్యోగులందరి కృషితోనే ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు పర్యావరణ పరిరక్షణ అవార్డు

## -జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగులందరి కృషితోనే ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కిందని ఆర్జీ-3 ఇంచార్జ్ జీఎం, ఏపిఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-1 ఉపరితల గని 2024-25 సంవత్సరానికి గాను సింగరేణి సంస్థలో ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారానికి ఎంపికైన. ఇట్టి పురస్కారాన్ని ఓసీపీ-1 పర్యావరణ అధికారి కె.కిషన్ అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి పార్థిరెడ్డి రాజారెడ్డి, ఓసీపీ-1 ఎన్విరాన్మెంట్ కొలుగురు కిషన్ లు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావును కలిసి అవార్డు ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జీఎం కొలిపాక నాగేశ్వర రావు మాట్లాడుతూ ఓసీపీ-1 ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ముందు ముందు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిఏ ఇంచార్జ్ ఎస్ఓటు జీఎం బి.వి.సత్యనారాయణ, అధికారి కోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్ట్

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఇచ్చిన ఆదేశాల మేరకు, కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎన్ఫోర్స్ డీఎస్పీ నరసింహారెడ్డి పర్యవేక్షణలో, కరీంనగర్ సైబర్ పోలీసుల ప్రత్యేక బృందం మహారాష్ట్ర రాష్ట్రంలోని పూణె, ఉస్మానాబాద్ జిల్లాల్లో సైబర్ మోసాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మహారాష్ట్రకు చెందిన ప్రసాద్ సురేష్ గువాహనే,చందన్ విఠల్ గవనే,శ్రేయాస్ ముకుంద కోలిలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలను పోలీసులు తెలుపుతూ నిందితులు "బిజినెస్ ఇన్వెస్ట్మెంట్", "రేటింగ్, రివ్యూ ప్రకటనలు", "పార్ట్ టైం ఉద్యోగాలు" వంటి పేర్లతో ప్రజలను మోసం చేశారు. బాధితుల నమ్మకాన్ని దెబ్బతీసి, వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయించుకున్నారు. ఈ మోసాల ద్వారా కేవలం కరీంనగర్ జిల్లాలో నమోదైన రెండు కేసులలోనే దాదాపు 92 లక్షల రూపాయలు బాధితులు కోల్పోయారు. నిందితులపై తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా కేసులు నమోదయ్యాయి.తదుపరి విచారణ, రిమాండ్ ఉత్తర్వుల కోసం న్యాయస్థానానికి నిందితులను హాజరు పరచడం జరిగింది.ఈ అరెస్టులో సీఐ సునీల్, ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది కేశవ్, అరుణ్, వసీం అక్రమ్, వెంకటేశ్ తక్షణ స్పందన, కృషిని అధికారులు ప్రశంసించారు. ఎటువంటి అవకాశాల పేర్లతో వచ్చే సందేశాలు, కాల్స్, లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలి.మీ వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్ వంటి సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు.మోసానికి గురైనట్లయితే వెంటనే సైబర్ హెల్ప్ 1930 కు కాల్ చేయండి అని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



**సూర్య, పాలకుర్తి**

ప్రభుత్వ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వ స్కూల్స్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థుల ప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి విమల సూచించారు. శుక్రవారం పాలకుర్తి మండలం కన్నాల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట సందర్భంగా రూపొందించిన గోడ పత్రికను ఎంఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందడం లో చూపే ఆసక్తి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంపై కూడా ఆసక్తి చూపాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాల ను సద్వినియోగం చేసుకొని పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే అవకాశం తమకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజనీ దేవి, ఉపాధ్యాయులు రాజయ్య, శ్రీనివాస్, కుమార్, సుజాత పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన కరీంనగర్ జిల్లా బాలుర జట్టు

**సూర్య, రామడుగు**

ఈనెల 04 నుండి 06 వరకు నల్గొండ జిల్లా నక్రేకల్ లో జరిగిన జూనియర్స్ బాయ్స్ %ద% గర్ల్స్ హ్యాండ్బాల్ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా పై ఫైనల్ లో 20-13స్కోర్ తో కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానం లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. కోచ్ గా మూల వెంకటేష్ మేనేజర్ గా శ్రీకాంత్ వ్యవహరించారు అని తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ గారు,ఈ విజయం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు గారు బాసర వేణి లక్ష్మణ్ గారు తెలిపారు ఇట్టి ఎంపిక పట్ల డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ వీరు గారు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెలి మహిపాల్ గారు జనార్దన్ రెడ్డి గారు ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్ గారు రమణ రావు గారు, జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్ గారు పేట సంఘం అధ్యక్షా/కార్యదర్శులు బాబు శ్రీనివాస్ ఆడెపు శ్రీనివాస్ %ాణ% లు %ా•ఖీ×% అధ్యక్షకార్యదర్శులు,వేను కుమార్ కోచ్ మూల వెంకటేష్, హ్యాండ్ బాల్ సంఘ బాధ్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్ సిరిసిల్ల కన్వీనర్ ప్రేమ్, జగిత్యాల తిరుమలేష్ శ్రీనివాస్ రాజు విద్యాసాగర్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం ,సంకల్పంతో సాకారం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంనిమ్మపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో "11 ఏళ్ల మోడీ పాలన %-% సంకల్పంతో సాకారం" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ పాలన,చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మహిళ సాధికారతపై నాయకులు ప్రసంగించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోలా కృష్ణస్వామి, తీగల రవీందర్, బైరగోని సురేష్ గౌడ్, బర్కం రమేష్, చీకటి మధు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత.

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 146 లో భూమి 2024 లో కరీంనగర్ ఆర్డీవో పర్యవేక్షణలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే కరీంనగర్ గారికి సర్వే చేసి హద్దులు కేటాయించగా ఆ హద్దులను ఇదే గ్రామానికి చెందిన కల్లెపల్లె అంజయ్య హద్దులు చెరిపి సాగు చేసుకుంటు న్నాడని ఎమ్మార్వో రాజేశ్వర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో కనకం వంశీ న్యాయవాది,కనకం కొమురయ్య,చిలుముల శంకరయ్య,తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర మెడికల్ హాల్ ప్రారంభం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ తీగలగుట్టపల్లి నందు శుక్రవారం రోజున వెంకటేశ్వర మెడికల్ హాల్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దయాబెటిక్,బి.పి వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల మందులు ఇంటి వద్దకే ఉచితంగా సరఫరా చేయబడును అని తెలిపారు.వివరాలకు ప్రో: సాయికుమార్ (9603505021)విఘ్నేశ్వర కాలనీ,తీగలగుట్టపల్లి, కరీంనగర్ ను సంప్రదించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారావు అందజేశారు. కోరుట్ల మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల అంజిరెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ డైరెక్టర్ బొల్లె నరసయ్య మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ రహీం డాక్టర్ సురేష్ కోరుట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి సంధి రెడ్డి అనంతరెడ్డి లింగంపల్లి రాజారెడ్డి నాగులపల్లి జైరెడ్డి సత్యం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బిజెపికి లాభం చేకూర్చే యత్నం

### - డివిజన్ల పునర్విభజన సాకుతో ముస్లింలు, దళితుల ఓట్లు చీల్చేశారు

### - ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ లో మాత్రం బీజేపీ కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు కనిపిస్తోందని, పలు అనుమానాలు తలెత్తుతున్నాయని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, శుక్రవారం ఒక ప్రకటనలో సంచలన ఆరోపణలు చేశారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీగా ఓట్లు వద్ద డివిజన్లలో దళితులు ముస్లింల ఓట్లను ఇతర డివిజన్లలో ఒకరికి ఒకరు కలవకుండా ఛీల్చేశారని ఇది కేవలం బిజెపి పార్టీకే లాభం చేకూరడం కోసం మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలవడం కోసం చేసిన కుట్రగా అభివర్ణించారు. దళితులు ముస్లింలు, కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో బిజెపి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లాభపడాలనే కార్యాచరణ ఇప్పటినుంచే మొదలుపెట్టిందని విమర్శించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా



ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం వెనుక ఎవరి హస్తము ఉందని ప్రశ్నించారు. 34, 54, 45, 47, 43, 26 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న బిజెపి ఆలోచన విధానం అమలు చేయడంలో ఏ అధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని, పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగిం చాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనపై జిల్లా కలెక్టర్ ను త్వరలో ఎంఐఎం పార్టీ తరపున ప్రతినిధి బృందం కలుస్తుందని వినతి పత్రాన్ని అందిస్తుందని అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోధని పేర్కొన్నారు. తమ పార్టీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి అధికారులు పాత పద్ధతిలోనే డివిజన్ల పునర్విభజనను కొనసాగించాలని లేనిపక్షంలో ఎంఐఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వ పాలనలో దేశానికి విశ్వఖ్యాతి

### - బీజేపీ అధ్యక్షులు తిప్పర్తి నికేష్

**సూర్య గన్నేరువరం**

2014 నుండి నేటి వరకు 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో భారతదేశానికి విశ్వఖ్యాతి వచ్చిందని , దేశ దిశా దశ మారిందని , గత 11 ఏళ్లలో మోడీ సర్కార్ దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి సాహసోపిత చారిత్రక నిర్ణయాలతో , విజయాలతో ముందుకు కొనసాగుతుందని బీజేపీ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ అన్నారు.. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ స్టేట్ కాన్సిల్ నంబర్ పుప్పాల రఘు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటుందని తెలిపారు మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభు త్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన వివిధ ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోడీ



ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోడీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసి ఆమోదించారు. ఈ కార్యక్రమలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమ కన్వీనర్ ఎలెటి చంద్రారెడ్డి, కో కన్వీనర్ పుల్లేల రాము, మచ్చ బాలరాజు,అటికం రామచంద్రం,బండి తిరుపతి,నందికొండ సురేందర్ రెడ్డి,కాంతాళ రాజిరెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి ,నందికొండ స్వామి రెడ్డి ,గీకురు అంజయ్య ,గుంటుకు లక్ష్మీపతి ,కనుకుంట్ల విష్ణు, విలాసారం రాములు, దొంగల జగన్, జి నరసింహస్వామి, సిహెచ్ అమర్ పాల్గొనరు.

# హుజూరాబాద్‌లో బిజెపి వర్క్ షాప్

**సూర్య, హుజూరాబాద్**

హుజురాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలతో వర్క్ షాప్ జరిగింది. వికసిత్ భారత్, అమృతకాలం సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పాకిస్తానీ ఉగ్రవాదులు పహల్గంలో చేసిన దుశ్చర్యకు బదులుగా ఆపరేషన్ సింధూర్ పేరిట మన సైనికులు చేసిన పోరాటం గొప్పదని అన్నారు. పాకిస్తాన్ ను వివిధ రంగాల్లో ఏకాకి చేయాలని భారత ప్రభుత్వం చూసిందని అన్నారు. పౌరుల ప్రాణాలను కాపాడడానికి వీరోచితంగా పోరాటం చేసిన జవాన్ ను చూసి ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునేలా చేసినందుకు గర్విస్తున్నామని అన్నారు. ప్రపంచం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న



పోరాటానికి కొత్త నమ్మకం ప్రోత్సాహం ఇచ్చిందని అన్నారు. ప్రధానిగా 11 సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సాధించిందన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటి లోని సమస్యల పరిష్కారం కోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు. పట్టణంలో కోతుల బెడద వల్ల మహిళలకు ముఖ్యంగా చిన్నారులకు గాయపరిచినటువంటి అనేక సందర్భాలు ఉన్నాయన్నారు. కరీంనగర్ రోడ్డు, వరంగల్ రోడ్డు నందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ రోడ్ కాలేజ్ మూలమలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. రానున్న ఎలక్షన్ లో ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్లలో భారతదేశ దిశ దశ మార్చిన మోడీ సర్కార్

### - బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు

**సూర్య, చొప్పదండి**

మూడోసారి కేంద్రంలో అధికా రంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత దేశ దిశా దశ మార్చిం దని,గత 11 ఏళ్లలో దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక



విజయాలతో ముందు కొనసాగు తుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల (వర్క్ షాప్) కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం- సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, ఎంపిటిసిల మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కోటేష్,గుంట రవి బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, విలాసాగరం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణం ప్రారంభం

### - లబ్ధిదారులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ధర్మారం గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి పూజా చేసుకున్నారు కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కలను సాకారం చేస్తూ వాళ్ళ పెదాలపై చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ బాబు కి ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి పోతుల శ్రీనివాస్ వినయ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు

## భూములను పేదలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి చంద్ర రాజేశ్వరరావు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**

స్వతహాగా భూస్వామ్య కుటుంబంలో జన్మించి, నిరంతరం పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పని చేస్తూ కుటుంబంలో తన వాటాకు వచ్చిన భూములను పేదలకు పంచిన గొప్ప మహోన్నతమైన నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చందర్ రాజేశ్వరరావు 111వ జయంతిని పురస్కరించుకొని రాజేశ్వరరావు చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,బూడిద సదాశివ నగర నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్, సాంబయ్య,సంపత్,సందీప్ రెడ్డి,వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు - ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ**

**సూర్య, కొత్తపల్లి**



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడ బ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరిం చలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతు న్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ళు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న దన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రె డిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజూరాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్దిదారు లకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాము

**- నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో కోరుట్ల మండలంలోని గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేశామని, పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందు కు సాగుతున్నామని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేదల పాలిట పెన్నిధిగా ప్రజలకు అందుబాటు లో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని పేదల ప్రభుత్వమని నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తామని, కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆయా గ్రామాల ప్రముఖులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికా రంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ప్రెసి డెంట్ పత్రాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. పేద ప్రజలు కూడా సన్నబియ్యం తో కడుపునిండా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అందజేస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జువ్వాడి నర్సింగరావుతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా శుక్ర వారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హా మీలను నెరవేరుస్తుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయ న పేర్కొన్నారు. అలాగే మండలాన్ని అన్ని రంగాల్లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని నిరుపేదల కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైర గోని నందు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, జంగం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి ఇంచార్జ్ ఎస్ఐగా మోతిరాం

**- బాధ్యతలు స్వీకరణ**

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల ఇంచార్జ్ ఎస్ఐగా మోతి రాం శుక్రవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఇల్లంతకుంట మండలానికి బదిలీ కాగా వేములవాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వ హించిన మోతిరాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోతిరాం మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## మండల కార్యశాల కార్యక్రమం

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవేందర్ యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 జూన్‌లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటిం టికి గడపగడపకు చేరవేయాలని సూచించారు. అదేవిధంగా సేవా సుపరి పాలన పేదల సంక్షేమం మరియు వికసిత్ భారత్ కార్యకలాపాలను అన్ని గ్రామాలలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జాతీయ కోఆర్డినేటర్ అనూష్, యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్ల నాగ రాజు, మాజీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాష్, భూత్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ దిశా కమిటీ మెంబర్ బట్టుపేరియా,బండారి మహేష్,భుక్య జగన్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్

**- బాధ్యతలు స్వీకరణ**

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా,రుద్రంగి నుండి ఇల్లంతకుంటకు బదిలీపై రాగా ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుళ్ళు కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి మాజీ సర్పంచ్ సత్కారం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం లో ఉంటూ శ్రీరాంపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో విద్యను అభ్యర్థిస్తూ మొన్నటి ఎస్ఎస్సి పరీక్షల్లో 530 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందెవేన శివకుమార్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ శు క్రవారం వసతి గృహంలో సత్కరించారు. అతనితోపాటు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన కే చరణ్ ఆబిక్, అఖిల్‌లను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థానాలను సాధించగలుగుతారన్నారు. పదవతరగతిలో కాకుండా పై చదువుల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపా ధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలను మించినది లేదు

**- ప్రధానోపాధ్యాయులు మల్క రాంకిషన్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రభుత్వ పాఠశాలను మించినది లేదని బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్క రాంకిషన్ రావు అన్నారు. బేగంపేటలో బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరపత్రాలతో ప్రచారం చేయడం చేశారు. ఈ కరపత్రంలో బడిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పొందు పరచి,బడి ప్రత్యేకతలను వివరించడం జరిగింది. 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం జరిగింది. 6వ తరగతి మా పాఠశాల లోనే చేర్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతా రాణి, మంగ, శ్రీదేవి, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షితను అభినందించిన ట్రినిటీ పాఠశాల చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని సిరిపురం వర్షిత ఇటీవల విడుదల అయిన పదో తరగతి ఫలితాలలో 567 మార్కులు సాధించింది. మార్కులు తక్కువ వచ్చినాయని బాధపడి మళ్లీ రీ వెరిఫికేషన్‌కి అప్లై చేస్తే తెలుగు పార్ట్-బి పేపర్ కౌంట్ చేయలేదని తెలిసి ఎగ్జామ్ బోర్డు వారు పేపర్ రీ వెరిఫికేషన్ చేసి 20 మార్కులు కలిపి శుక్రవారం బోర్డు నుంచి లెటర్ పంపించడం జరిగింది. దీంతో వర్షిత 587 మార్కులతో పెద్దపల్లి జిల్లా స్థాయిలోనే రెండో స్థానం సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన వర్షితను వాణి పాఠశాల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ ప్రశాంత్ రెడ్డి, పీఈటి తిరుపతి, ఉపాధ్యాయ బృందం అభినం దించారు.

## పెళ్లిరోజు పుణ్యకార్యం..

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్ర ధర్ రెడ్డి వనిత దంప తులు తమ పెళ్లి రోజు సందర్భంగా శుక్రవా రం పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరుపు కున్నారు. తమ పెళ్ళి రోజు సందర్భంగా వికలాంగుల పాఠశాలకు క్వింటా ల్ బియ్యంతో పాటు రెండు ఫ్యాన్లు, నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు. రాబోయే రోజులలో స్ఫూర్తి మానసిక విద్యార్థుల పాఠశాలకు తనవంతుగా వీలైనంత సహాయం చేయడానికి ముందుంటానని ఈ సంద ర్భంగా చక్రధర్ రెడ్డి తెలిపారు. మాన సిక వికలాంగుల కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణలో కులగణన చేపట్టాలి

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీ పోరాటాలకు స్పందించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ ఆలస్యంగానైనా కులగణన చేపడతామని ప్రకటించడం హర్షనీయమని, ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కులగణన చేపట్టే కార్యక్రమాన్ని మార్చి 2027 వాయిదా వేయడం పట్ల పలు అనుమానాలకు, సందేహాలకు తావిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జనగణలో కులగన చేపట్టే ప్రక్రియను వాయిదా వేయడం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ అభిప్రాయపడ్డారు. ఈ అనుమానాలన్నింటిని నివృత్తి చేయాల్సిన భాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని ఆయన అన్నారు. బిజెపి పార్టీ తమకు అనుకూలమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ బోర్డు బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులాంటివి ఎలాంటి కాల పరిమితి లేకుండా అనతి కాలంలోనే పార్లమెంట్లో ఆమోదించారన్నారు. అలాంటిది కులగణనను రెండు సంవత్సరాల కాలం పాటు వాయిదా వేయడంలో ఆంతర్యమేమిటో అర్థంకాని అంశమన్నారు. రెండేళ్ల తర్వాత చేపట్టే కులగణనకు ఇప్పుడు షెడ్యూల్ విడుదల చేయడం బిజెపి పార్టీ రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తుందనడములో ఎలాంటి సందేహం లేదన్నారు. బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్ తమిళనాడులలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ప్రయోజనాల కోసమే కులగణన ప్రకటన చేశారనేది బీసీ సమాజానికి అర్థమవుతుందన్నారు. మీ పార్టీ ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ బీసీల సంక్షేమం పట్ల అభివృద్ధి పట్ల నిజమైన ప్రేమ ఉన్నట్లయితే తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 % రిజర్వేషన్ల బిల్లు తమిళనాడు తరహా 9వ షెడ్యూల్లో చేర్చి తక్షణమే ఆమోదిస్తూ చట్ట రూపంలోకి తేవాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ప్రత్యేక కమిషన్ వేసి పేదరికం ఆధారంగా ఈడబ్ల్యూఎస్ లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. మహిళా బిల్లు 33 శాతములో బీసీ మహిళలకు సబ్ కోట ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర కులగణన కోసం మరియు ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి ఆరు నెలలలోపే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను ఓట్ల కోసం, సీట్ల కోసం వాడుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని, వచ్చే నెలలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్%శ్% ఆధ్వర్యములో తగిన కార్యాచరణతో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్, నాయకులు గంగుల లింగం కుమార్, చౌదరి రాజేశం, కక్కర్ల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు గండి కొడుతున్న నాయకులు.

## - అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో మండల నాయకులు అధికారులు గండి కొడుతున్నట్లు బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు కొంతమంది నాయకులు, అధికారులతో కుమ్మక్కయ్యి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు స్థానిక ఎంపిడివో కార్యాలయానికి ముట్టడించారు. అనంతరం కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో కలిసి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. అలాగే రాజీవ్ యువ వికాస విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారు అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమా చారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్, కత్తుల రమేష్, నాగెల్లి రాజిరెడ్డి, రావుల ఎంకన్న, నారాయణ, పిల్లి వేణు, బిల్లా వెంకట్ రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, బోయిని రమేష్, నాయకులు మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యత పెంపుదలకు నేటి నుంచే కార్యాచరణ

## - జి-13 గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని ఏరియాలలో చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు లో జి 15 గ్రేడ్ బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాల వారు స్వీకరించడానికి ఆసక్తి చూపడం లేదని, కనుక అన్ని ఏరియాలలో జి 13 గ్రేడు బొగ్గును సంసిద్ధం చేసి రవాణా చేయాలని సంస్థ సి అండ్ యండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు ఆదేశించారు. శనివారం నుంచి దీనిని కార్యాచరణలో పెట్టాలని స్పష్టం చేశారు. శుక్రవారం నాడు బొగ్గు నాణ్యత పెంపుదలపై అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం జీఎంలు, ఇతర అధికారులతో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, ఈడి కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తక్కువ గ్రేడ్ గల బొగ్గును స్వీకరించడానికి వినియోగదారులు ముందుకు రాకపోవడం వల్ల కంపెనీకి అపార నష్టం జరిగే ప్రమాదం ఉందని, దీనిని నివారించడం కోసం జి 13 గ్రేడ్ వచ్చే విధంగా ఏరియాలలో తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జి 13 గ్రేడు బొగ్గుకు థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి డిమాండ్ ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని పదేపదే సమావేశాల్లో కోరుతున్నారని, నాణ్యతలేని బొగ్గు వల్ల ప్రయోజనం లేదని వివరిస్తున్నారని, కనుక నాణ్యత ప్రమాణాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆర్జీ-1 ఏరియాలో జీ-8 గ్రేడ్ కొనసాగేలా, అలాగే ఆర్జీ-2 ఏరియాలో జీ-11 గ్రేడ్ కొనసాగించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాల కొరత వల్ల వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కూడా సమీక్షించారు. ఇంధన సరఫరా ఒప్పందం ప్రకారం కంపెనీ ఇస్తామని ఒప్పుకున్న గ్రేడు బొగ్గును ఇవ్వనట్లయితే నష్టపరిహారం కూడా చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బొగ్గు రవాణాకు సంబంధించిన సమస్యల పై చర్చించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
## - జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతి

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో మెరుగైన పారిశుద్ధ్యం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల సహకారంతో మెరుగైన పారిశుద్ధ్యం సాధించవచ్చని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 6, 7వ వార్డులలోని బండ అంకూస్ వాడ, రజకవాడల లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కాలనీలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్త చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేశారు. వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకుపోయిన సిల్టును మట్టిని తొలగించారు. రోడ్ల పై వాహనాలకు అడ్డుగా వేసిన మొరం, ఇసుక కుప్పలను జెసిబితో తొలగించారు. మొదటి శుక్రవారంను పురస్కరించుకొని బండ అంకూస్ వాడలో ప్రజలు సేకరించిన పొడి చెత్తను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రవీందర్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# తూము మరమ్మత్తులు చేయాలని వినతి

**సూర్య, వీణవంక**

వీణవంక పెద్ద చెరువు పై ఆధారపడి సుమారు 300 మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామని, గత రెండు సంవత్సరాలుగా చెరువు యొక్క తూము చెడిపోయి నీరు వృధాగా పోవడం వలన చేపలు చనిపోతున్నాయని, దీని వలన మత్స్యకారుల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మోటం వెంకటేష్ పేర్కొన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూము మరమ్మత్తులు చేయగలరని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాయిశెట్టి కుమారస్వామి, డైరెక్టర్ చుక్కల రవీందర్, సభ్యులు రాయిశెట్టి వెంకటేష్, గట్టు రామయ్య, రాయిశెట్టి రమేష్, చొప్పరి సునీల్, నాయిని మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

